క్లుప్తంగా

ఆలయానికి వెండి బహూకరణ



గార్ల: గార్ల సమీపంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి దేవాలయం వెండి వాకిలి ఏర్పాటు కోసం దాతలు మహేందర్‌జైన్ అర కేజీ, పి.రాంబాబు పావుకేజీ వెండిని ఆదివారం స్వామివారికి బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా బుజ్జి, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్



కురవి: మండల కేంద్రానికి చెందిన ముంజాల అర్చన అనే చిన్నారి మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించింది. ఆదివారం హైదరాబాద్‌లో ప్రేమ ట్రస్ట్ పర్‌ఫెక్ట్ ఎడ్యూకేషనల్ సొసైటీ అండ్ కల్చరల్ అకాడమీ నేతృత్వంలో నిర్వహించిన భారతీయ నృత్యోత్సవాలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో నిర్వహించగా అత్యంత ప్రతిభ కనబరిచిన చిన్నారికి అవార్డును అందజేశారు.

బీమా చెక్కు అందజేత

డోర్నకల్: మండలంలోని రాయిగూడెంకు చెందిన ఐనాల వెంకన్న కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు గతంలో శ్రీరాం ఇన్సూరెన్స్ ద్వారా భీమా పొందడంతో రూ.4,18,711 విలువైన చెక్కును మృతుడి భార్య లలితకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రాంచంద్రునాయక్ చెక్కును అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బత్తిని శ్రీనివాస్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, శ్రీరాం ఫైనాన్స్ డీఎం చిరంజీవి, బీఎం సంపత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కురవి: కురవి మండల కేంద్రానికి చెందిన పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ బాధ్యుడు రాంచంద్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని మల్యాల గ్రామంలో ఉమ్మడి మల్యాల గ్రామ మాజీ ఎంపీటీసీ బానోత్ చిమ్నానాయక్ ఆధ్వర్యంలో రేగడి తండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి బానోతు రాజునాయక్ తరుపున 25 మంది గ్రామ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జిల్లా కమిటీ ఎన్నిక



మహబూబాబాద్: హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు యూనియన్ గౌరవ అధ్యక్షుడు జి.రాంబాబు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి సమక్షంలో మానుకోట జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలిగా జి.సులోచన, ఉపాధ్యక్షురాలు హేమ, ప్రధాన కార్యదర్శి మంగమ్మ, కోశాధికారి రోజా, సహాయ కార్యదర్శి సునీత, గౌరవ అధ్యక్షుడిగా యాళ్ల మురళీధర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

ఊరంతా వనభోజనాలకు..



గార్ల/దంతాలపల్లి/కేసముద్రం: వర్షాకాలం ప్రారంభమై 20 రోజులు దాటినా నేటి వరకు వర్షాలు పడక పోవడంతో పలు గ్రామాల్లో ప్రజలు ఆదివారం వనబోజనాలకు వెళ్లారు. కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన పలు ముస్లిం కుటుంబాలకు చెందిన సుమారు 120 మంది కలిసి ఊరి చివరన ఉన్న అటవీ ప్రాంతానికి వన భోజనాలకు వెళ్లారు.

తాటిచెట్టుపై పిడుగుపాటు

గూడూరు: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి భారీ ఉరుములు మెరుపులతో కూడిన ఈదురు గాలుల వర్షం ప్రారంభమైంది. ఈ క్రమంలో పోలీస్‌స్టేషన్ ప్రహరీని ఆనుకొని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం పక్కనే గల తాటిచెట్టుపై భారీ శబ్దంతో పిడుగు పడింది. ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి.

పందులతో పరేషాన్

- పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్న వరాహాలు
- పట్టణంలో విపరీతంగా పెరిగిన పందుల సంఖ్య
- కట్టడి చేయడంలో అధికారుల విఫలం
- ప్రజలకు తప్పని తిప్పలు



కంకరబోడ్ ప్రాంతంలో పందుల గుంపు

మహబూబాబాద్: అసలే వానా కాలం.. చిన్నవాన పడినా.. పరిసరాలు చిత్తడిగా మారుతుంటాయి.. నీటి నిల్వతో సాధారణంగానే దోమలు విపరీతంగా పెరిగి వ్యాధులు వ్యాపిస్తాయి. దీనికి తోడుగా మహబూబాబాద్‌లో పందులు విపరీతంగా పెరిగి స్వైర విహారం చేస్తున్నాయి. అవి రోడ్లపైనే తిరగడం వలన వాహనదారులకు అడ్డుగా వచ్చిన సందర్భాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మానుకోట మున్సిపాలిటి పరిధిలో 36వార్డులు 25,000 పైగా గృహాలు ఉన్నాయి. 68,889 మంది జనాభా, 57,828 మంది ఓటర్లు ఉన్నారు. పారిశుద్ధ్యం పరంగా చూస్తే 141 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు విపరీతంగా పెరుతున్నాయి. వాటితో ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. ఇంటి గేట్ తీసి ఉన్నా, ఇంటి తలుపులు తీసి ఉన్నా ఇంట్లో వస్తున్నాయని పలు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాలలో అసంపూర్తి కాల్వలతో మురుగునీరు పెరిగి పందుల సంఖ్య పెరిగి పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. వాటి బెడదను అరికట్టాలని మహబూబాబాద్ వాసులు కోరుతున్నారు.

నోటీసులు ఇచ్చాం..

పందుల పెంపకందారులకు నోటీసులు ఇచ్చాం. రెండు, మూడు రోజుల్లో వారితో సమావేశం నిర్వహించి వాటి బెడద లేకుండా చేస్తాం. అనంతారం గ్రామ శివారులో పందుల పెంపకం కోసం ఐదు ఎకరాల స్థలంను రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఆవిషయంలో రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలం సమస్య కూడా లేకుండా చేస్తాం.

\- టి.ప్రసన్నరాణి, కమిషనర్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



లబ్ధిదారులకు ఇంటి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్రాపురం కాలనీ శివారులో రెండు వందల డబుల్ బెడ్రూం ఇళ్ల పూర్తి కాగా ఇటీవల మంత్రి కేటీఆర్ వాటిని ప్రారంభించారు. కాగా ఆదివారం లబ్దిదారులకు సంబంధిత పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు. దేశంలోనే నంబర్ వన్ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కావాలనే తనపై బురద జల్లే కుట్రలు చేస్తున్నారని, ఆవిషయంలో వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారన్నారని కాలమే అన్ని విషయాలకు సమాధానం చెబుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, తహసీల్దార్ ఇమ్మానియల్, నోడల్ అధికారి సదానందం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు అజయ్‌సారథిరెడ్డి, చిట్యాల జనార్దన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆరోగ్య శ్రీలోవర్తించని వ్యాధుల కోసమే సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, నాయకులు మనోహర్ రెడ్డి , శ్రీదేవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



గార్ల: ర్యాలీలో పాల్గొన్న జీపీ కార్మికులు, నాయకులు

గార్ల: పంచాయతీ కార్మికులకు గత ఏడాదిలో ఇచ్చిన సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గార్లలో పంచాయతీ కార్మికులు నిర్వహించిన ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించి కార్మికుల సమ్మెను విరమింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి, పి రమేష్, దస్తగిరి, గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కురవి: గ్రామ పంచాయతీ విధుల్లో చేరాలని అధికారులు ఒత్తిడి చేయడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం కురవి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జీపీ కార్మికులు, సిబ్బంది ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీపీ కార్మికులు, సిబ్బంది తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే జీపీ అధికారులు ఉదయం పనిలోకి రావాలని ఒత్తిడి చేయడంతో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. దీనికి నిరసనగా జీపీ ఎదుట ధర్నా చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కర్నం రాజన్న, సైదులు, రవి, నర్సయ్య, సుగుణ, యాకమ్మ, కృష్ణ, రమణమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.

12న విద్యా సంస్థల బంద్

మహబూబాబాద్ అర్బన్ : ఈనెల 12వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏళ్లు గడుస్తున్న విద్యారంగం అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. కార్పొరేట్ పాఠశాల యాజమాన్యం లక్షల ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సమావేశంలో మధు, సాయి, వీరబాబు, సూర్య ప్రకాష్, బానోత్ సింహాద్రి పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్లు

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023–24 విద్యా సంవత్సరం సంబంధించి డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు ఈనెల 31వరకు చివరి తేదీ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజు, కోఆర్డినేటర్ మల్లేశం ఆదివారం తెలిపారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించడానికి జూలై 31 వరకు అవకాశం ఉందని, పూర్తి వివరాలకు 73829 29705 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

కొత్తగూడ: విద్యుత్ వినియోగ దారుల సమస్యలు పరిష్కరించేందుకు ఈనెల 11న మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సురేష్ ఆదివారం తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బయ్యారం: గురువులతో పూర్వ విద్యార్థులు

బయ్యారం: బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2001–2002 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమ్మేళనం నిర్వహించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గురువులు వెంకట్ రెడ్డి, నారాయణరావు, రాంప్రసాద్, శ్రీధర్, వీరన్న, వెంకన్న, రవిందర్, రవికుమార్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఫాతిమా హైస్కూల్ 1990–91 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో బోనగిరి నాగేశ్వర్‌రావు, శ్రీచరణ్, రచ్చ రాము, కిరణ్, ప్రవీణ, శాలిని, జాగృతి, శ్రీదేవి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న రాజు

నెహ్రూసెంటర్: భారతదేశాన్ని రక్షించుకోవడం, జాతీయోద్యమ ఆకాంక్షల సాధన కోసం బీజేపీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని అంబేడ్కర్ యువజన సంఘం వ్యవస్థాపకుడు జేబీ రాజు, సామాజిక విశ్లేషకులు రమేష్‌పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథ భవన్‌లో భారత్ బచావో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. జైసింగ్ రాథోడ్, పోట్ల నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ తేజావత్ బెల్లయ్యానాయక్, బోడ లక్ష్మణ్, గుగులోత్ బీమానాయక్ పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల కోసం ఉద్యమిద్దాం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్: గిరిజనుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్, జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.ప్రసాద్‌నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈనెల 30న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆదివారం అంబేడ్కర్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన బంధు ప్రకటించాలని, ఎస్టీ జాబితాలో 11బీసీ కులాలను చేర్చాలని చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలన్నారు. ఎస్టీల రిజర్వేషన్ రాష్ట్రంలో 10శాతం, కేంద్రంలో 14శాతం పెంచి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బంజార మిషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్‌నాయక్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేవి, భూక్య లక్ష్మి, కేలోత్ రమేష్‌నాయక్, సాయినాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేక ఆరోపణలు

నెల్లికుదురు: నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ వెంటే మేమంతా నడుస్తామని బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల సుధాకర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బైరు కొమురయ్య, మునిగంటి కుమార్, బాల కృష్ణ పాల్గొన్నారు.

రథయాత్రను విజయవంతం చేయాలి

మరిపెడ రూరల్: ఈనెల 20వ తేదీన జిల్లా కేంద్రానికి చేరుకునే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్ కోరారు. ఈసందర్భంగా ఆదివారం మండలంలోని గాలివారిగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఉద్యోగుల పాత పెన్షన్ సాధన లక్ష్యంగా 'అభి నహితో కభీ నహి' అనే నినాదంతో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం సితప్రజ్ఞ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో చేపట్టే ఈ రథయాత్ర ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దోమల లింగయ్య, కరుణాకర్, నగేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

'మా నాన్నను కొట్టిన వారిని శిక్షించాలి'



వేడుకుంటున్న కుటుంబ సభ్యులు

మరిపెడ రూరల్: 70 ఏళ్ల వృద్ధుడని చూడకుండా మా నాన్న వెన్నుపూస విరిగేల కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని మండలంలోని భూక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోతు తండాకు చెందిన వృద్ధుడి పెద్ద కుమారుడు మాలోతు బీకు, కూతురు బానోతు హైమ, భార్య బూరి వేడుకున్నారు. మాలోతు తండాకు చెందిన వృద్ధుడు మాలోతు హన్మకు ఇద్దరు కుమారులు ఉన్నారు. హన్మ భార్య బూరితో వేరుగా ఉంటున్నారు. ఈక్రమంలో చిన్న కుమారుడు మాలోతు ఈకు భార్య అయిన మాలోతు ఈరి నిత్యం వృద్ధ దంపతులతో గొడవ పెట్టుకుంటుంది. ఇదేక్రమంలో ఆదివారం ఇద్దరు కలిసి వృద్ధుడిని తీవ్రంగా కొట్టారు. ఓ బండ రాయిపై వృద్ధుడిపై వేయడంతో వెన్నుపూసకు తీవ్ర గాయమైందని కుటుంబ సభ్యులు విలపించారు. ఈ విషయంపై మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజాప్రతినిధులుగా ఎన్నికవడం అదృష్టం



చైర్మన్ దంపతులను సన్మానిస్తున్న ఎంపీటీసీలు

మరిపెడ రూరల్: ప్రజాప్రతినిధులుగా ఎన్నికకావడం, ప్రజలకు సేవచేసే భాగ్యం కలుగడం ఎంతో అదృష్టమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. ఎంపీటీసీలుగా ఎన్నికై నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని పలు గ్రామాల ఎంపీటీసీలు బీచ్‌రాజ్‌పల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, మంజుల దంపతులను ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, వైస్ ఎంపీపీ గాదె అశోక్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రఘురాములు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోలేరమ్మకు బోనాలు

పెద్దవంగర: మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ఆదివారం పోలేరమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. డప్పుచప్పుళ్లతో సాయంత్రం అమ్మవారికి ప్రతి ఇంటి నుంచి ఆడపడుచులు బోనాలు తీసుకవచ్చి పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా ఇంటిల్లిపాదితో సుఖంగా పాడి పంటలతో గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య తెలిపారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడిగా వెన్నెం సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జక్కా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వల్లంల వెంకటేశ్వర్లు యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొండం ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా బానోతు దేవేందర్ నాయక్, దాసరి శ్రీను, కోశాధికారిగా చల్లా యాదిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా చల్ల మీనారెడ్డి, కమ్మగాని వెంకన్న, చల్ల రవీందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాంరెడ్డి ఎన్నికయ్యారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

తొర్రూరు: విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏబీవీపీ సంఘం ముందు వరుసలో నిలుస్తుందని సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగధారి సిద్దు అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని సమీకృత వసతి గృహ ఆవరణలో ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్రీకాంత్, శివ, సాయి, మహేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గంగారం: మండలంలోని పందెం గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకుడు పూణెం ప్రభాకర్ అన్న అబ్బాయి పూణెం కోటేశ్వర్‌రావు ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబానికి ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాలే కనకయ్య, కోదండరామలయం సేవా కమిటీ చైర్మన్ సైప సురేష్, కోదండరామ్ వైద్య కమిటీ చైర్మన్ ప్రతపాని శ్రీకాంత్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పల్లె సురేష్, డైరెక్టర్లు తాళ్ల అశోక్, రామాలయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సైప రాంచందర్‌లు పాల్గొని పరామర్శించారు. అనంతరం రూ. 15వేల ఆర్థికసాయం అందించారు.

ద్విచక్రవాహనాలు ఇవ్వాలి

మరిపెడ: గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, ద్విచక్ర వాహనాలివ్వాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపెడలో ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికుల అభివృద్ధి కోసం సంవత్సరానికి రూ. వెయ్యి కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. రూ.5వేల పింఛన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

పోడు రైతులు పత్రాలు అందజేయాలి

బయ్యారం: మండలంలో పోడుపట్టాలు అందుకున్న రైతులు రైతుబంధు పోర్టల్‌లో ఆన్‌లైన్ అప్లికేషన్ చేయడానికి అవసరమైన డాక్యుమెంట్స్‌ను తమకు అందజేయాలని మండల వ్యవసాయాధికారి రాంజీ ఆదివారం తెలిపారు.

మసీద్ కమిటీ అధ్యక్షుడిగా షఫీయోద్దీన్

గార్ల: గార్ల జమా మసీద్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ మసీద్ కమిటీ అధ్యక్షులుగా ఎండి.షఫీయోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.బుడాన్, ఉపాధ్యక్షులుగా ఎండి.రహీం, సహాయ కార్యదర్శిగా ఎస్‌కె.మునీర్, కోశాధికారిగా ఎస్‌కె.మౌలానాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గీత కార్మికులకు రుణాలు ఇవ్వాలి

కురవి: గీత కార్మికులకు రూ.లక్ష రుణాలు ఇవ్వాలని రాష్ట్ర గీత పనివారల సంఘం కార్యదర్శి పోగుల శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపెల్లి కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెన్నెం సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జక్క రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వల్లపు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా కొండం ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శులుగా బానోతు దేవేందర్, దాసరి శ్రీను,కోశాధికారిగా యాదిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మీనారెడ్డి, వెంకన్నగౌడ్, రవీందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాంరెడ్డి ఎన్నికైయ్యారు.

కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయం

గార్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ జి.రవి అన్నారు. ఆదివారం పలుగ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ఆయన విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణగౌడ్, జన్నయ్య, భయ్య సురేష్, వెంకటేశ్వర్లు, భిక్షపతి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మరిపెడ రూరల్: మండలంలోని తండధర్మారం గ్రామానికి చెందిన లకావత రాంజీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ రాంజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులు ఓదార్చి వారిని పరామర్శించారు. తానంచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఓడపల్లి నాగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు.

చిన్నగూడూరు: చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన కంచనపల్లి బిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

బలరాంనాయక్ పరామర్శ..

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ ఆదివారం వెన్నం లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు.

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన వ్యాపారి లెంకపల్లి వెంకటేశ్వర్లు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక



ప్రమాణస్వీకారం చేస్తున్న సంఘం సభ్యులు

నెహ్రూసెంటర్: పద్మశాలి సంఘం మహబూబాబాద్ పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న తెలిపారు. జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర బజారులో గల సంఘ భవన్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడిగా గద్దె రవి, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి శ్రీనివాస్, కోశాధికారిగా కల్వకుంట్ల శ్రీనివాస్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులచే అఖిల భారత పద్మశాలి సంఘం పరిశ్రమ, విభాగ వైస్ చైర్మన్ అనుమాండ్ల వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయించారు.

విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం జరిగింది. సీనియర్ జర్నలిస్టు గుండోజు దేవేందర్ చారి అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనం మొదట విశ్వకర్మ భగవాన్‌కు గౌరవ వందనం చేసి అనంతరం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తూములూరి సత్యనారాయణ చారి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు పమ్మి సనాతన చారి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్రచారి, ఆర్ఎంపీ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరోజు రవీంద్ర చారి, విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంటి ముఖేష్ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్, (S.R) : 7997958185
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646